గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ ఆర్.సుభాష్ రెడ్డి

మరియు

గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ బి.శివ శంకర రావు

ఎఫ్.సి.ఎ.నెం.180 & 189/2010

మరియు

ఎఫ్.సి.ఎ.ఎమ్.పి.నెం.29&30/2015

ఉమ్మడి తీర్పు:- (గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ.ఆర్.సుభాష్ రెడ్డి ద్వారా)

విజయవాడ, కుటుంబ న్యాయస్థానం-కమ్-IV అదనపు జిల్లా మరియు సెషన్స్ న్యాయమూర్తి ఓ.పి.నెంబర్లు.170 మరియు 393/2006లో తేది. 25-06-2010న జారీ చేసిన ఉమ్మడి ఉత్తర్వు వలన భాదితులైన, కుటుంబ న్యాయస్థానముల చట్టం1984 క్రింద ఈ అప్పీళ్లు దాఖలైనవి.

అప్పీలుదారుడు మరియు ప్రతివాది భార్యాభర్తలు.ప్రతివాది-భార్య వైవాహిక హక్కులను పునరుద్దరించుటను కోరుతూ, హిందూ వివాహ చట్టం, 1955, సెక్షన్ 9 క్రింద ఓ.పి.నెం.170/2006, మరియు సి.ఆర్.పి.సి., సెక్షన్ 125 క్రింద ప్రతి నెలా రూ.5000/- చొప్పున తనకు మరియు బిడ్డకు మనోవర్తి నిమిత్తము ఎమ్.సి.నెం.41/2006ను దాఖలు చేయగా, అప్పీలు దారుడు-భర్త, తనకు మరియు ప్రతివాదికి మధ్య జరిగిన వివాహం రద్దును కోరుతూ, హిందూ వైవాహిక చట్టం, సెక్షన్ 13(1)(ఐబి) క్రింద ఓ.పి.నెం. 393/2006 దాఖలు చేసెను.

కుటుంబ న్యాయస్థానము, సవాలు చేయబడుతున్నఉత్తర్వు తేది.25-06-

2010 ద్వారా, అప్పీలుదారుని ఓ.పి.ని కొట్టి వేయుచూ, ప్రతివాదికి ప్రతి నెల రూ.6000/- మరియు ప్రతినెలా రూ.2000/- చొప్పున బిడ్డకు మనోవర్తిగా చెల్లించవలెనని అప్పీలుదారుని ఆదేశించుచూ ప్రతివాది దాఖలు చేసిన ఓ.పి. మరియు ఎమ్.సిలను అనుకూలంగా పరిష్కరించెను.

ఎమ్.సి.నెం.41/2006లో జారీయైన ఉత్తర్వు వలన వ్యధితుడైన అప్పీలుదారుడు-భర్త క్రిమినల్ ఆర్.సి.నెం.1415/2010 దాఖలు చేసెను, తేదీ.02-09-2010 ఉత్తర్వు ద్వారా, బిడ్డకు ఇవ్వబడిన పోషణ వ్యయమును నిర్ధిష్టము చేయుచూ ప్రతివాదికి ఇవ్వబడిన మనోవర్తి పరిమాణాలను నెలకు రూ.6000/- నుండి రూ.5000/- గాను సవరించెను, ఇలా ఉండగా ఓ.పి.నెం.లు.170 మరియు 393/2006లలోని ఉత్తర్వు వలన వ్యధితులై ప్రస్తుత అప్పీళ్లు దాఖలు చేయబడినవి.

అప్పీళ్లు పెండింగులో ఉండగా,రాజీని నమోదు చేయుటకు మరియు, పిటిషన్లతో పాటు జత చేయబడిన రాజీ విజ్ఞప్తుల షరతులకు లోబడి తనకు మరియు అప్పీలు దారునికి జరిగిన వివాహమును రద్దు చేయుట ద్వారా, సి.పి.సి. ఆర్డర్ XXIII రూల్ 3 క్రింద, ప్రతివాది - భార్య ఎఫ్.సి.ఎ.ఎమ్. పి.నెంబర్లు. 29 మరియు 30/2015 లను దాఖలు చేసెను.

పిటిషన్లకు మద్దతుగా వేసిన ప్రమాణ పత్రములో, కక్షిదారులు వివాదంను పరిష్కరించుకునట్లు గాను, మరియు క్రిమినల్ ఆర్.సి.నెం. 1415/2010లో తేది.02-09-2010లో ఈ కోర్టు జారీ చేసియున్న ఉత్తర్వు ప్రకారంగా అప్పీలుదారుడు-భర్త, ప్రతివాది మరియు బిడ్డకు మనోవర్తి చెల్లించుటకు అంగీకరించెను అనునటువంటి కొన్ని

నియమములు మరియు నిబంధనలకు లోబడి వారి మధ్య రాజీ కుదిరినదనియు, పేర్కొనబడినది.

విచారణకు వచ్చియున్నప్పుడు, కక్షిదారులు వ్యక్తిగతంగా హాజరైనారు, వారి వారి న్యాయవాదులచే గుర్తింపబడినారు, పిటిషన్లతో జత చేయబడిన రాజీ విజ్ఞాపన షరతులకు లోబడి అప్పీళ్లను పరిష్కరించవలెనని కోరబడినది.

పిటిషన్లలో వేసిన ప్రమాణ పత్రములో పేర్కొన్న కారణముల దృష్ట్యా, అభ్యర్ధించినట్లుగా ఎఫ్.సి.ఎ.ఎమ్.పి. నెం.29 మరియు 30/2015 లు అనుకూలంగా పరిష్కరించబడినవి, మరియు ఫలితంగా, అప్పీలుదారు మరియు ప్రతివాది మధ్య వివాహము రాజీ విజ్ఞాపనలో గుర్తించబడిన నియమములు మరియు షరతులకు లోబడి రద్దు చేయుచూ అప్పీళ్ల అనుకూలంగా పరిష్కరించబడినవి.రాజీ విజ్ఞాపన పత్రము, డిక్రీలో భాగమై ఉండవలెను. ఈ కోర్టు తేది.02-09-2010 జారీ చేసిన క్రిమినల్ ఆర్.సి.నెం.1415/2010లో ఉత్తర్వు ప్రకారం ప్రతివాది మరియు ఆమె మైనర్ బిడ్డకు, మనోవర్తికి అర్హులని స్పష్టము చేయబడినది.తేది.02-09-2010 ఉత్తర్వు ప్రకారం మనోవర్తి చెల్లించుటలో అప్పీలుదారుడు విఫలమైనట్లైతే, మనోవర్తి డిక్రీ అమలు చేయుటకు ప్రతివాది ఆమె బిడ్డకు అనుమతింపబడినారు, ఆ సందర్భంలో, మనోవర్తి పెంపు కొరకు భవిష్యత్తులో దరఖాస్తు వేసుకొనుటకు కూడా వారికి స్వేచ్ఛ ఇవ్వబడినది.

ఈ విజ్ఞప్తులలో పెండింగ్ లో ఉన్న ఇతర పిటిషన్లు ఏదైనా ఉంటే ముగించబడతాయి. ఖర్చుల గూర్చి ఉత్తర్వులు లేవు.

ఆర్.సుభాష్ రెడ్డి, న్యాయమూర్తి

డాక్టర్ బి. శివ శంకర రావు, న్యాయమూర్తి

11 ఫిబ్రవరి,2015